విజయమాధవి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గుంటూరు మిర్చి యార్డు డైరెక్టర్ కొప్పుల విజయ మాధవి ఆధ్వర్యంలో జగనన్న మళ్లీ సీఎం కావాలని కోరుతూ గురువారం ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గుంటూరు బ్రాడీపేటలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గౌడ్ సంఘం కోలా అన్నపూర్ణ, స్వచ్ఛం సేవా సమితి అధ్యక్షులు మట్టా ఉమామహేశ్వరరావు గౌడ్, సభ్యులు నాని గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.కృష్ణప్రియ, శంకరరావు, సరిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌గా ప్రకర్‌జైన్ బాధ్యతలు

విశాలాంధ్ర, తెనాలి : సబ్ కలెక్టర్‌గా నియమితులైన ప్రకర్ జైన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా వైకుంఠపురం శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. గతంలో సబ్‌కలెక్టర్‌గా పనిచేసిన గీతాంజలి శర్మ గ్రామ, వార్డు సచివాలయాల అదనపు డైరెక్టరుగా బదిలీపై వెళ్ళారు. ఆమె స్థానంలో వచ్చిన ప్రకర్ జైన్ 2020-21 బ్యాచ్‌కు చెందిన ఐఎయస్ అధికారి. కాకినాడ, ఢిల్లీలో శిక్షణ పూర్తి చేసుకొని తొలిసారిగా తెనాలి సబ్‌కలెక్టర్‌గా వచ్చారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ మొండివైఖరి విడనాడాలి

విశాలాంధ్ర-తాడికొండ : అంగన్‌వాడీ సమస్యల పట్ల ప్రభుత్వం నుంచి వైఖరి విడనాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై.నేతాజీ ప్రభుత్వాన్ని గురువారం కోరారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత పది రోజులుగా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు దీక్షలు చేస్తున్నారని ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలనే వర్కర్లు అడుగుతున్నారని అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం సరికాదన్నారు. సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎడ్లపల్లి గాంధీ, రామ్మోహన్ రావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

ఆప్ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులుగా విజయ దీపక్

విశాలాంధ్ర-గుంటూరు : ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీని గెలిపించడం ద్వారానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సిరా రమేష్ అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులుగా కె.విజయ దీపక్‌ను గురువారం నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేశారు. విజయ దీపక్ మాట్లాడుతూ ప్రతి జిల్లా నుంచి లక్ష మందిని పార్టీ సైనికులుగా తయారు చేసే దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గుంటూరు పార్లమెంట్ సభ్యులు ఏకే ఖాన్ పాల్గొన్నారు.

నవశకంలా యువగళం సభ

విశాలాంధ్ర-గుంటూరు : విజయనగరంలో జరిగిన విజయోత్సవ సభ ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల ఆశలకు ఒక నవశకంగా నిలిచిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మహమ్మద్ నసీర్ ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ రాజకీయ సమావేశాలకు హాజరు కాని విధంగా విజయనగరం సభకు టీడీపీ, జనసేన శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారన్నారు. సభకు వచ్చిన జనసంద్రాన్ని చూసి వైసీపీ మంత్రులకు, జగన్‌మోహన్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతుందని అన్నారు. మంత్రి రోజా లోకేష్ గురించి వ్యంగంగా మాట్లాడటం సరికాదన్నారు. ఆమె మంత్రిగా ప్రజలకు ఏమి చేసిందో ఒక్కసారి చెప్పాలని అన్నారు. రాబోయే రోజులలో టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని సెయింట్ జోసఫ్స్ హైస్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. లయోలా కాలేజీ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ మేలిచెస్ట్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రిస్మస్ అంతరార్థంను చక్కగా వివరించారు. క్రిస్మస్ అంటే విధేయత, సహకారం, వినయం, ప్రేమ, ఆదరణ అనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ రెజీనా మేరీ, ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. బాలయేసు పుట్టుకను అద్భుతమైన నాటిక రూపంలో ప్రదర్శించారు. చిన్నారులు తమ దుస్తులు, అభినయం, హావభావాలతో వేదికను మరింత ఆకర్షణీయం చేశారు.

24న మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి

విశాలాంధ్ర-గుంటూరు : వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు మరో బ్లాక్‌బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఈ నెల 24వ తేదిన సాయంత్రం 6 గంటలకు అందించనుంది. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టిలు ఈ సినిమాలో నటించారు. ఈ ప్రీమియర్‌ను మరింత ఉత్సాహపరిచే విధంగా సినిమా ప్రసారం సమయంలో ఒక ఆకర్షణీయమైన పోటీ నిర్వహిస్తుంది. దీంట్లో ప్రేక్షకులు ఐదు ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ పోటీలో పాల్గొనేందుకు వీక్షకులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు లేదా ఇచ్చిన నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు. ప్రతి ప్రశ్న తరువాత లక్కీ విజేతలకు బహుమతులు అందజేస్తారు.

సెంట్రమ్ బ్రాండ్ అంబాసిడర్‌గా కాజల్ అగర్వాల్

గుంటూరు: ప్రపంచంలోనే నంబర్ వన్ మల్టీవిటమిన్ బ్రాండ్ సెంట్రమ్, భారతదేశంలో తన కొత్త శ్రేణి మల్టీ విటమిన్, ప్రొటీన్ల శ్రేణిని విడుదల చేసేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నటి కాజల్ అగర్వాల్‌ను ప్రకటించింది. కాజల్‌తో కలిసి సెంట్రమ్ క్యాంపెయిన్ సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను, పోషకాహార అంతరాలను భర్తీ చేసేందుకు ఆహారంతో పాటు మల్టీ విటమిన్‌లను చేర్చడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది సెంట్రమ్ మద్దతుతో కాజల్ తన బహుళ పాత్రలను అంతరాయం లేకుండా నిర్వహించడాన్ని హైలైట్ చేస్తుంది.

మిర్చియార్డ్‌లో అయ్యప్ప పడిపూజ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమాజ హితాన్ని కాంక్షిస్తూ అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించినట్లు ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మిర్చియార్డులోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కమిటీ వ్యవస్థాపకులు లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. అందరిని సన్మార్గంలో నడిపించే శక్తి అయ్యప్ప దీక్షకు ఉందని, దీక్షాధారుల దివ్యధామమే పదునెట్టెంబాడీ పడిపూజ అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రేన్ సంస్థల అధినేత గ్రంధి కాంతారావు, రామచంద్ర ఫర్నిచర్స్ అధినేత సుబ్బారావు, బాల మణికంఠ సేవా సమితి సత్యనారాయణ రెడ్డి, వరసిద్ధి వినాయక దేవస్థానం ఆలయ కమిటీ నిర్వాహకులు, మిర్చి ఫ్యామిలీ మెంబర్స్ కొత్తపల్లి శివ సామిరెడ్డి, పాల్గొన్నారు.

సమాధానం చెప్పమంటే... సస్పెండ్ చేస్తారా!

- ఈ చర్య ప్రజాస్వామ్యానికి పాతర వేయడమే..
- సస్పెన్షన్‌లను నిరసిస్తూ నేడు జిల్లాలో నిరసనలు
- జయప్రదానికి రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు : పార్లమెంట్‌లో చోటు చేసు కున్న ఘటనపై మోదీ సర్కార్ స్పందించాలని... సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం దుర్మార్గమని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ చర్య ప్రజాస్వామ్యానికి పాతర వేసే విధానానికి పరాకాష్టగా నిలుస్తుందని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, పార్లమెంటరీ వ్యవ స్థను కాపాడుకోవడానికి ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 22న జిల్లాలో తలపెట్టిన నిరసన ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. ఇండియా కూటమి పార్టీలు, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అధ్యక్షతన గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఇండియా కూటమి నాయకులు సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, సీపీఎం జిల్లా నాయకులు చిష్టి, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు లోకం భాస్కరరావు, వీసీకే పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయసుధ, జనతా దళ్ యు ఎన్.సాంబశివరావు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం పార్లమెంటు నుంచి 141 మంది ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. భారతదేశ పార్లమెంటు చరిత్రలో ఎన్నడు లేని విధంగా 141 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేసి మోదీ ప్రభుత్వం సరికొత్త రికార్డును సృష్టించిందని ఎద్దేవాచేశారు. బీజేపీ ఎంపీ ఇచ్చిన సిఫార్సు లేఖ ద్వారా డిసెంబర్ 13న లోక్ సభ గ్యాలరీలోకి అగంతకులు సందర్శకులుగా ప్రవేశించి పొగ బాంబులు వదిలి అలజడి రేపారని, ఈ దుర్ఘటనపై... పార్లమెంట్‌లో భద్రత వైఫల్యాలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని ఎంపీలు డిమాండ్ చేయడమే నేరంగా పరిగణించిన నరేంద్ర మోదీ సర్కార్ పార్లమెంటు ఉభయ సభల నుంచి ఎంపీలను సస్పెండ్ చేయడం ఏమాత్రం సమంజసం కాదని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ నిరంకుశ పాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. మోదీ ప్రభుత్వ నిరంకుశ చర్యలను, ఎంపీల సస్పెన్షన్లను ఖండిస్తూ ఈ నెల 22వ తేదీన జరిగే నిరసన కార్యక్రమాల్లో మేధావులు, అన్ని వర్గాల ప్రజలు, ఇండి యా కూటమి పార్టీల, ప్రజాసంఘాల నాయకులు అంద రూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని 2024లో గద్దెదించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంత రావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, శ్రామిక జన సమాఖ్య నాయకులు బి.విల్స న్ బాబు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు యన్నం సుధాకర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, నగర సమితి సభ్యులు ఆకిటి రామచంద్రుడు, నూతలపాటి చిన్న, వి.వెంకటేశ్వరరావు, పీరా తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-గుంటూరు : జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాశం వెంకటేష్, బందెల నాసర్ జీ డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు సాంఘిక సంక్షేమ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. వెంకటేష్, నాసర్ జీలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రతి ఒక్క పేద విద్యార్థికి ఉన్నత విద్యను దగ్గర చేస్తానని హామీ ఇచ్చారని, కానీ నేడు ఆ హామీ హామీగానే మిగిలిపోయిందే తప్పా ఆచరణలో లేదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్‌లో సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని అన్నారు. రెండు నెలలు గడుస్తున్నా కూడా పూర్తి స్థాయిలో విద్యార్థులకు దుప్పట్లు అందించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. విద్యార్థులకు ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎక్కడ నిద్రించడానికి కనీసం పరుపులు కూడా అందించలేదని వాపోయారు. ఏ ఒక్క హాస్టల్‌లో కూడా పూర్తి స్థాయిలో ట్యూబ్ లైట్స్, ఫ్యాన్స్ లేవని, చాలీచాలని బాత్‌రూమ్స్‌తో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు చెల్లిస్తున్న డైట్ చార్జెస్ ఏమాత్రం విద్యార్థులకు సరిపోవని, ఆ చార్జీలతో విద్యార్థులకు పౌష్టికాహారం ఎలా అందుతుందని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రోజుకు రూ.100 చొప్పున నెలకు రూ.3 వేలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్స్‌ను నాడు-నేడులో చేర్చి అభివృద్ధి చేయాలని కోరారు. అలానే జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ప్రతి నెల జరగాల్సిన డాక్టర్స్‌తో పర్యవేక్షణ జరగట్లేదని, దీనివలన విద్యార్థులు అనారోగ్యానికి గురై ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. హాస్టల్స్‌లో పూర్తిస్థాయిలో కుళాయిలు కూడా లేవని, ఒక కుళాయితో దాదాపు 150 మంది విద్యార్థులు స్నానం చేస్తున్నారని అన్నారు. గత నాలుగు నెలలుగా డైట్ చార్జీలను విడుదల చేయకుండా విద్యార్థులను ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కొన్ని కోట్ల రూపాయాలు బకాయిలు ఉన్నాయని, తక్షణమే వాటిని విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాల విభజన తరువాత ఒకే వార్డెన్‌కు మూడు హాస్టల్స్ ఇన్‌చార్జ్‌గా నియమించడం వలన విద్యార్థులపై సరైన పర్యవేక్షణ లేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ట్యూటర్స్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే హాస్టల్స్‌లో ఖాళీగా ఉన్న కుక్, వాచ్‌మెన్, కమాటి, వార్డెన్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాలేజ్ అటాచ్డ్ హాస్టల్స్(సీఏహెచ్)కు సొంత భవనాలు నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యశ్వంత్, అఖి, కిరణ్, అమర్నాథ్, డేవిడ్, బన్నీ, కిరణ్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

భూహక్కుల చట్టం రద్దు చేయాలని న్యాయవాదుల నిరసన

విశాలాంధ్ర-తెనాలి : ప్రభుత్వం హడావిడిగా వెలుగులోకి తెచ్చిన యాక్ట్ నెం.27/2023 భూహక్కుల చట్టం రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు పెద్దఎత్తున నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా గత కొన్ని వారాలుగా ఈ చట్టాన్ని రద్దుచేయాలని ప్రజలకు న్యాయం చేయాలని న్యాయవాదులు చేస్తున్న నిరసనలో భాగంగా తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కోర్టు ఆవరణ నుండి బయలు దేరిన పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలియజేశారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఈ చట్టం వల్ల ప్రజలకు జరిగే తీవ్ర నష్టాలను గురించి వివరించారు. తెనాలి బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు మందలపు వేణుగోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ చీకటి చట్టాన్ని అక్టోబర్ 31, 2023నుండి అమలులోకి తెచ్చిందని, ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భూహక్కు చట్టం ప్రకారం ఎటువంటి అర్హత అనుభవం లేని రాష్ట్ర ప్రభుత్వంచే నియమించిన ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ నమోదు చేసే హక్కు రిజిష్టరులో ఒక్కసారి భూహక్కుదారుడిగా పేరును నమోదు చేసిన తరువాత ఈ భూములపై ఎవరు కోర్టుకు వెళ్ళే అవకాశం లేదని అందువల్ల నిజమైన హక్కుదారుడికి నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై హక్కును జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటు చేయబోవు రెవెన్యూ ట్రిబునల్స్‌లోనే తేల్చుకోవాలని, అంతేకాని నష్టం జరిగినవారు కోర్టుకు వెళ్ళడానికి వీలులేదని చెప్పారు. ప్రముఖ న్యాయవాది హరిదాసు గౌరీ శంకర్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా రెవెన్యూ ట్రిబునల్స్ నందు కేసు దాఖలు చేయాలనుకుంటే రెండు సంవత్సరముల లోపే దాఖలు చేయాలని సదరు నమోదు చేసిన వివరాలు ఆన్‌లైన్‌లో లభించవని ఈ చట్టంలో భూహక్కులు ఎప్పుడు ఎవరిపేరుతో నమోదు అయినవో పొందుపరచరని తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న తరువాత నష్టపోయిన వ్యక్తి కేసును దాఖలు చేయాలనుకున్నా అవకాశం లేదని అందువల్ల అసలైన హక్కుదారులకు తీవ్రనష్టం జరుగుతుందని తెలిపారు. ఒకవేళ ఎవరైన కోర్టుకు వెళ్ళినా ఆ కేసులను కోర్టు వారు స్వీకరించారని చెప్పారు. ఈ చీకటి చట్టం ప్రకారంగా భూహక్కుదారుడిని నిర్ణయించే అధికారం ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్‌కే ఉంటుందని, అందువల్ల అసలు హక్కుదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మాదినేని రాంప్రసాద్ మాట్లాడుతూ న్యాయపరిధిలోని అంశాలపై న్యాయస్థానంలో విచారణ చేయకుండా రాజకీయ జోక్యం ఎక్కువగా ఉండటం జరుగుతుందని అందువల్ల ఈ చట్టాన్ని సవరించమని న్యాయవాదులు పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ చీకటి చట్టం గురించి న్యాయవాదులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పలువులు న్యాయవాదులు నినాదాలు చేశారు.

ఏపీలో కేంద్రం ఎన్నికల సంఘం ఆదేశాలు అమలు కావడం లేదు : ఎంపీ గల్లా

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఎక్కడా అమలు కావడం లేదని గుంటూరు పార్లమెంటు సభ్యులు గల్లా జయదేవ్ గురువారం జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్లలో జాబితా అక్రమాలు, దొంగ ఓట్ల వ్యవహారంపై పార్లమెంటులో ప్రస్తావించచారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడం ఎన్నికల సంఘం ప్రధాన విధి అని కానీ, ఆంధ్రప్రదేశ్‌లో ఆ విధమైన పరిస్థితి కనిపించడం లేదన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందన్నారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించే విషయంలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను డీఆర్‌ఓలు, స్థానిక సిబ్బంది ఏమాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదని, ఒత్తిడిడులకు లొంగి వారికి అనుకూలంగా జాబితాలో మార్పులు చేస్తున్నారన్నారు. ఇదే విషయంపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నేతృత్వంలో ఎన్నికల సంఘాన్ని కలిసి పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఓటర్ల జాబితా నుంచి టిడిపి సానుభూతి పరులు, కార్యకర్తల ఓట్లు తొలగిస్తున్నారని ఆధారాలతో వివరించారు. ఏపీలో జరుగుతున్న ఎన్నికల అక్రమాలను నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వెంటనే స్థానికులతో సంబంధం లేని అధికారుల పర్యవేక్షణలో ఓటర్ల జాబితా రూపొందించేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఏపీలో స్థానికేతర అధికారుల పర్యవేక్షణలో ఓటర్ల జాబితా రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఓటర్ల జాబితాలో లోపాలను కింది స్థాయి అధికారులపైకి నెపం నెట్టేసి ఉన్నతాధికారులు చేతులు దులుపుకుంటున్నారు. తుది ముసాయిదా జాబితా విడుదల చేసిన సందర్భంలో 13 లక్షలకు పైగా దొంగ ఓట్లు ఉన్నాయని గుర్తించినట్లు ఎన్నికల సంఘం అధికారులు చెప్పారు. దొంగ ఓట్లు ఉన్నాయని అధికారికంగా ప్రకటించిన తర్వాత కూడా అందుకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించే చర్యలు చేపట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కేంద్ర న్యాయశాఖ మంత్రిని కోరారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం, విధివిధానాల బిల్లుపై జరిగిన చర్చలో జయదేవ్ పాల్గొన్నారు. బిల్లుకు టీడీపీ పార్లమెంటరీ నాయకులు మద్దతు తెలియచేసారు.

సామాజిక పెన్షన్లు పెంచి ఇవ్వాలి: జంగాల

విశాలాంధ్ర-మంగళగిరి : సామాజిక పెన్షన్‌దారులందరికీ పెన్షన్లు పెంచి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళగిరి మండలం నూతక్కి గ్రామంలో గురువారం సామాజిక పెన్షన్, వృద్ధాప్యం, వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లు రూ.2750 ఏమాత్రం సరిపోవట్లేదని వీరికి రూ.6 వేలు పెంచి ఇవ్వాలని, వికలాంగుల పెన్షన్ రూ.3 వేలు సరిపోవట్లేదని వీరికి రూ.7 వేల వరకు వరకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు నూతక్కి సచివాలయంలో సామాజిక పెన్షన్‌దారులతో అర్జీలు పూర్తి చేయించి సచివాలయ అడ్మిన్‌కి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, జవ్వాది సాంబశివరావు, ఎస్‌కే మదీనా, పెన్షన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు

విశాలాంధ్ర-మంగళగిరి : అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళగిరిలోని గౌతమ్ బుద్ధ రోడ్డు వెంబడి అంబేద్కర్ విగ్రహం వద్ద 10వ రోజు చేరుకున్న నిరవధిక సమ్మెకు ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు గురువారం మద్దతు తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం చేయాలని, వేతనాలు పెంచాలని, రాష్ట్రంలోని అంగన్‌వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే : సాయికృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మోసపూరిత హామీలతో రాష్ట్ర యువతను మోసం చేసి ముఖ్యమంత్రి చేసుకుంటున్నది జన్మదిన వేడుకలు కాదు అని, నిరుద్యోగుల దగా దినోత్సవం అని, రాష్ట్రంలో ఉద్యోగాలు రాక మానసికవేదనతో జరిగిన నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ దుయ్యబట్టారు. జగన్ మొండివైఖరికి నిరసనగా సాయి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం జిల్లా టిడిపి కార్యాలయంలో నిరుద్యోగ దగా దినోత్సవం పేరుతో జాబు క్యాలెండరు చిత్రపటటానికి రాష్ట్రంలో ఉద్యోగాలు లేక గడచిన 4 ఏళ్లలో ఆత్మహత్యలు చేసుకున్న 1345 మంది నిరుద్యోగ యువత పేరుతో వ్రాసి ఉన్న చిత్రపటా నికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. సాయి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీ పోస్టులు యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి నూతన సంవత్సరం వస్తున్న తరుణంలో ఈసారన్నా జాబులున్న జాబు క్యాలెండరును విడుదల చేయాలని, గడచిన 4 ఏళ్లుగా ప్రభుత్వ నోటిఫికేషన్ల జాప్యం వలన వయోపరిమితి కోల్పోయిన సుమారు 50000 మందికి ప్రత్యామ్యాయ మార్గంగా ఆదుకోవాలి లేదా నిరుద్యోగ భృతి కల్పిం చాలని, గ్రూప్ 1,2 అభ్యర్థుల వయోపరిమితిని 42 నుండి 44 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, కంచర్ల శ్రీనివాస రావు, కార్పొరేటర్ సుకావరపు బాలాజీ, ప్రభా కర్, దామచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK AHAMMAD ALL (Old Name), S/o. SHAIK ABDUL THURAB, R/o. D.No.3-1-99, Rajendra Nagar 2nd Lane, Guntur, Guntur District - 522006, Andhra Pradesh, have changed my name to SHAIK AHAMMAD ALI. Hereafter my name is known as SHAIK AHAMMAD ALI.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ప్రేమతోనే సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర-గుంటూరు : సమాజంలోని చాలా సమస్యలను డబ్బు పరిష్కరించలేదని.... ప్రేమతో అన్ని సమస్యలను తీర్చవచ్చునని స్టూడెంట్ కౌన్సిలర్, మోటివేషనల్ స్పీకర్ ఆర్.శ్రీనివాసరావ్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని విద్యార్థుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసరావ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ జీవితంలో ఎదురయ్యే సమస్యలతో పాటు నిజాలనేవి కఠినంగా ఉన్నా సరే ఎదుర్కోవడానికి మానసికంగా సిద్ధపడాలన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో కష్టసుఖాలనేవి సాధారణమని, జీవితంలో చీకటి తర్వాత వెలుగులు కూడా నిండుతాయని తెలియజేసారు. ఏసుక్రీస్తు బోధనలు వర్తమాన సమాజానికి మార్గదర్శకాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. విద్యార్థులు ఆలపించిన క్రిస్మస్ గీతాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు కట్టిపడేశాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర, తెనాలి : వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అభిమానులు, పార్టీ నాయకులు, ఆర్యవైశ్య నాయకులు కలిసి గంగానమ్మపేటలో జగన్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ముందుగా దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెనాలి నియోజకవర్గంలో పలుచోట్ల ఈ వేడుకలు జరుపుకున్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీస్త్రీలకు, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికారమేష్, మద్దాలి శేషాచలం, ప్రసాద్, ఆలమూరి విజయలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిశంకరుల అడుగుజాడల్లో ఆస్ట్రేలియా యువతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఖండాంతరాలు దాటి వచ్చిన ఓ విదేశీ వనిత మన హిందూ ధర్మం గురించి గొప్పగా ప్రచారం చేస్తోంది. అది కూడా కాలి నడకన దేశం మొత్తం కలియ తిరుగుతూ...అన్ని ప్రాంతాలలో ధార్మిక పరిమళాలు వెదజల్లుతోంది. గట్టిగా మూడు పదులు నిండని వయసులోనే జగద్గురువులైన ఆదిశంకరుల అద్వైతాన్ని అవపోసన పట్టాలని..మన భారతీయ ఔన్నత్యపు అంచులు చవిచూడాలని..మన సంస్కృతీ సంప్రదాయాల లోతుపాతులు మరింత అధ్యయనం చేయాలని కంకణం కట్టుకున్న ఆ యువతి పేరు "జోరీ మో". జాత్యహంకారం అధికంగా గల ఆస్ట్రేలియాలో జన్మించినా...భరత జాతి అంటేనే ఆమెకు వల్లమాలిన ప్రీతి. అందుకే ఆమె తన చిన్నతనం నుంచే భారతీయ యోగా, ధ్యానంలో శిక్షణ పొంది ప్రస్తుతం ఆస్ట్రేలియాలోని ఔత్సాహికులకు తనే స్వయంగా శిక్షణ ఇస్తుంది. తన జీవిత పరమార్థం ఏదో ఉందని భావించిన జోరీ మో ఆదిశంకరుల అడుగుజాడలను అన్వేషిస్తూ గతేడాది భారతదేశంలోని పూరీ చేరుకుంది. ఇక అక్కడి నుంచి ఆ ఆస్ట్రేలియా అమ్మాయి ఆధ్యాత్మిక పాదయాత్ర మొదలెట్టింది. ఈ క్రమంలో గుంటూరు చేరుకున్న ఆమెను కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) నేతృత్వంలో పలువురు బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, ఆంధ్ర కేసరి అభిమాన సంఘం నేతలు కలిసి చక్కని ఆతిథ్యం ఇచ్చారు. పర్యటన తాలూకు పూర్తి వివరాలు తెలుసుకుని తమ పూర్తి సంఘీభావాన్ని తెలిపారు.

PUBLIC NOTICE

I, Sujatha Lakshmi Narra, W/o. Late Narra Venkateswara Rao, currently residing at Chandramoulinagar, Guntur, hold shares in Torrent Pharmaceuticals Limited, Pune in the joint names of Sujatha Lakshmi Narra, Rama Krishna Narra and S.Vasumathi.The details are as follows:

Folio Number	Share Certificate Number	No. of shares	Distinctive Numbers
TRE 0004645	249	200	115801 - 116000
TRE 0004645	8393	400	85005534 - 85005933
TRE 0004645	97538	800	338322603 - 338323402

I lost these share certificates at my residence. If anyone find the same please handover to me at Flat No.30, 5th floor, Venkatesh Estate Apartment, ½ Chandramoulinagar, Guntur- 522007, A.P., Contact No. 9490311955.
Dated 21.12.2023, Guntur

यूनियन बैंक Union Bank of India — వైకుంఠపురం శాఖ, వైకుంఠపురం, అమరావతి మండలం, పల్నాడు జిల్లా, ఫోన్ : 8928405971.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు ది.02-01-2024, మంగళవారం సాయంత్రం 4.00 గం॥లకు మా శాఖ ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టబోనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.02-01-2024 మధ్యాహ్నం 2.00 గం॥లలోపు తమ గుర్తింపుకార్డును చూపి రూ.5,000/-లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

ఋణ ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
059716540005142	మాదల నరేంద్రబాబు, తండ్రి: మాదల శ్రీనివాసరావు, నివాసము: వైకుంఠపురం, అమరావతి (మం), పల్నాడు జిల్లా.	19.00

తేది: 21-12-2023, ప్రదేశం: వైకుంఠపురం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వైకుంఠపురం శాఖ, పల్నాడు జిల్లా

P.N.C & K.R. COLLEGE OF P.G. COURSES
Palnadu Road, NARASARAOPET. Palnadu Dist - 522 601.
Cell : 9705729029, 9848484202 www.pnckr.com.

Spot Admissions in M.Sc Chemistry & M.Sc Computer Science Courses for Academic Year 2023-24

A few Leftover seats in M.Sc. (Computer Science) & M.Sc. Chemistry are available for conduct of Spot Admissions on **27-12-2023 (Wednesday).** Candidates who have not taken admission so far are only eligible. Interested Candidates should bring all the original certificates (SSC, Inter & Degree), Caste Certificate, Study Certificate and Aadhar / Any Govt. ID Proof.

Place : Narasaraopet
Date : 22-12-2023
- Dr. M.Prem Chand, M.D., D.M.
Secretary & Correspondent

BAPATLA ENGINEERING COLLEGE
BAPATLA-522102, BAPATLA DISTRICT, A.P.

APPGCET-2023 SPOT ADMISSIONS

APPGCET Spot Admissions will be held on 26.12.2023. Eligible candidates who have not taken admission so far in any institution can approach the Principal with all original certificates, photos and prescribed fee. The spot admissions will be made as per the guidelines of the Convener.

ADMISSION NOTIFICATION FOR CATEGORY 'B' SEATS IN M.SC COURSES FOR THE ACADEMIC YEAR 2023-2024

Applications are invited from the candidates for admission into **1st year M.Sc** courses under category 'B'.

College Name	Branch	Approved Intake	Category 'B' seats
Bapatla Engineering College	M.Sc (Organic Chemistry)	30	6
	M.Sc (Computer Science)	40	8

Registration fee is Rs.1,600/- cash or Demand Draft in favor of Principal, Bapatla Engineering College, Bapatla. Applications can be obtained from college office or download from college **website www.becbapatla.ac.in.** Last date for submission of filled applications is **26.12.2023 by 1.00P.M**

BAPATLA, Date : 21-12-2023 — Sd/- SECRETARY, BAPATLA EDUCATION SOCIETY.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

విద్యార్థులకు ఎమ్మెల్యే ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని పెద్దమసీదు వద్ద గల జెడ్.పి.హెచ్.ఎస్ ఉర్దూ స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు అందిస్తున్న ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై మరింత శ్రద్ధ చూపాలని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సుమారు 30 వేల రూపాయల విలువ గల ట్యాబ్‌లను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, బై జూస్ యాప్‌ను పొందిపరిచి ఇస్తున్నారని తెలిపారు. నిరుపేదలకు సైతం విద్య దక్కాలనే ముఖ్య ఉద్దేశంతో మీ యొక్క తల్లిదండ్రులు ఖాతాలో అమ్మ ఒడి రూపంలో ప్రతి సంవత్సరం నగదును వేస్తున్నారని తెలిపారు. అలాగే జగనన్న గోరుముద్ద రూపంలో మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చేవిధంగా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనే విధంగా నేడు పాఠశాలలను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదని గుర్తుచేశారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వినుకొండ పట్టణంలోని విష్ణుకుండి నగర్, గాయత్రి నగర్ నందు గల మంచి నీటి చెరువు (సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్) నందు శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. వినుకొండలో ఉన్న మంచి నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ఇక్కడ ఉన్న మంచి నీటి చెరువు నిర్మాణమే నిదర్శనం అని తెలిపారు. గత ప్రభుత్వంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ స్థలాన్ని కబ్జా చేసి అనేక విధాలుగా లాభాలు పొందారని, ఇప్పుడు ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక అనేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ఈ మంచి నీటి చెరువు చుట్టూ, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశామని, త్వరలోనే ఇక్కడ అనేక హంగులతో వైఎస్సార్ ఉద్యానవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన అందిస్తున్న జగన్: మక్కెన

విశాలాంధ్ర-వినుకొండ: సంక్షేమ పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దేవుడు మరింత ఆశీస్సులు ఇచ్చి ముందుకు నడిపించాలని మాజీ ఎమ్మెల్యే వైస్సార్సీపీ నాయకులు మక్కెన మల్లికార్జున రావు ఆకాక్షించారు. జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వినుకొండ కొత్తపేట లోని సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల బాలిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం విద్యార్థినీలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ విద్య పట్ల అనేక సంస్కరణలు.. ఎన్నో సంక్షేమ ఫలాలతో... రాష్ట్రంను అభివృద్ధి చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అని ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గుంటకల్ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ అనుమల నాగ ప్రసాద్ రావు, కర్రీ అంజయ్య, కౌన్సిలర్లు ఘంటా కాలేష్, ఎలిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి: సీపీఐ

విశాలాంధ్ర-వినుకొండ: ఆర్టీసీ డిపో నుండి వినుకొండ మండలం చీకటిగల పాలెం గ్రామంలో ఉన్న మోడరన్ స్కూలుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఐ వినుకొండ నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ డిఎంకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ: "గత కొన్ని రోజులుగా వినుకొండ డిపో నుండి చీకటిగల పాలెం మోడరన్ స్కూలుకు ఆర్టీసీ బస్సు లేకపోవడంతో ఆ దారిలో పోతున్న ఏదో ఒక బస్సులో స్కూలుకి వెళ్లాలంటే విద్యార్థులు సకాలంలో స్కూలుకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి మోడల్ స్కూలుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని లేకపోతే విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉలవలపూడి రాము, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, పొట్లూరి వెంకటేశ్వర్లు, పులి శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జగన్ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ ఆర్టీసీ డిపో లోని కంట్రోల్ పాయింట్ వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజరు బాణావత్ కోటేశ్వర నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ షేక్ దస్తగిరి సతీమణి శ్రీమతి షేక్ షకీల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గురించి వారు ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు చేసిన మేలు తెలియజేశారు. ఈ సందర్భంగా వినుకొండ డిపోలో పని చేస్తున్న వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోషియేషన్ సభ్యులకు నూతన సంవత్సర కానుకగా పర్యావరణ హిత గన్ని బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దుబ్బుల నాగరాజ కుమార్, కార్యదర్శి ఇనగంటి ఆంజనేయులు, సుమన్ రెడ్డి, ముజీర్ హుస్సేన్, సంజీవరెడ్డి, ఎస్.విజయ కుమార్, జి.బాబు, దరియావలి, మరియన్న పాల్గొన్నారు.

24న సాహితీవేత్త సోమేపల్లి సంస్మరణ సభ

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, గుంటూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులుగా సాహిత్యాన్ని సుసంపన్నం చేసేలా విశేష కృషి చేసి ఈ నెల 14న పరమపదించిన సాహితీ కృషీవ లుడు సోమేపల్లి వెంకట సుబ్బయ్య సంస్మరణ సభ ఈ నెల 24న ఉదయం 10 గంటలకు ఎస్వీఎన్ కాలనీలోని చిన్మయ పంక్షన్ హాలులో జరుగుతుందని జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుభాని, కోశాధికారి నానా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో కవులు, రచయితలు, నగర ప్రముఖులు, సాహిత్యాభిమానులు పాల్గొ ని సోమేపల్లి సాహితీ సేవలను, ప్రభుత్వ అధికారిగా పలు హోదాలలో ప్రజలకు చేసిన సేవలను స్మరించుకుని ఘన నివాళులర్పించాలని కోరారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ జరిపే అంగన్వాడీల నిరవధిక సమ్మె గురువారం 10వ రోజుకు చేరుతుంది. వినుకొండ పట్టణంలోని సురేష్ మహల్ వద్ద జరుగుతున్న అంగన్వాడీల సమ్మె శిబిరం వద్దకు పల్నాడు జిల్లా టీడీపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం పట్ల వైసిపి ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం సరైన విధానం కాదన్నారు. అంగన్వాడీల పోరాటానికి టిడిపి జనసేన పార్టీలు అండగా ఉంటాయన్నారు. టిడిపి జనసేన సంయుక్తంగా త్వరలో అధికారంలోకి వస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి అంగన్వాడీల సమస్యలు తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలను విస్మరించిందని ఏద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు అనేక వాగ్దానాలు చేసి గద్దెనెక్కాక విస్మరించి మరవడం దుర్మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీల నెల జీతం కంటే వెయ్యి రూపాయలు పెంచి ఇస్తానని జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలను మోసం చేయటం అత్యంత దుర్మార్గమన్నారు. ప్రజా సమస్యలను విస్మరించి జగన్ రెడ్డి లక్షల కోట్లు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు మద్యపానం నిషేధమని వాగ్దానం చేసిన జగన్ రెడ్డి వీధికో బెల్ట్ షాపులు పెట్టి కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించాలి. అవినీతి అక్రమాలతో దోపిడీలతో లక్షల కోట్లు దోచుకోవడమే తప్ప పేదల కష్టాలు ఈ ప్రభుత్వానికి పట్టవని అన్నారు. అంగన్వాడీలకు వయోపరిమితిని పెంచి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్కర్లకు ఐదు లక్షలు హెల్పర్లకు 2 లక్షలు పెంచాలని, తెలంగాణ రాష్ట్రం కంటే అంగన్వాడీలకు నెల జీతం పెంచాలని, సుప్రీంకోర్టు ఆదేశాలు నిర్వహించి అంగన్వాడీలకు గ్రాడ్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ఏ.ఎల్. ప్రసన్నకుమారి, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకురాలు శారమ్మ, అంగలకుదురు ఆంజనేయులు, బండి కోటయ్య, నాయకులు జి.పద్మ, షేక్ మున్ని, పి.ఉమా, శంకరి, శ్రీదేవి, కృష్ణకుమారి, ప్రసూనాంబ, విజయ కుమారి తదితరులు పాల్గొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాదినేని ఆంజనేయులు, పఠాన్ ఆయున్ ఖాన్, పల్ల మీసాల దాసయ్య, పీవీ సురేష్ బాబు, కర్నాట వెంకట రెడ్డి, వాసిరెడ్డి లింగమూర్తి, ముత్తినేని ఏడుకొండలు, పలువురు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన యువగళం పాదయాత్ర

- లోకేష్ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు
- వైసీపీ అధికారంలోకి రాదు
- జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: యువగళం పాదయాత్ర రాజకీయాల్లో ఒక సంచలనమని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక అడ్డంకులు, అవరోధాలు కల్పించడంతోపాటు తప్పుడు కేసులు పెట్టినప్పటికీ లోకేష్ పాదయాత్ర 3132 కిలోమీటర్లు సాగిందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లోకేష్ యువగళం పాదయాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. పాదయాత్ర ముగింపు సభకు ఐదు లక్షల పైగా ప్రజలు తరలి వచ్చారని అన్నారు. వేదికపై చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్, బాలయ్య బాబును చూసిన ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయని చెప్పారు. వైసిపి నిర్వహిస్తున్న బస్సు యాత్రకు స్పందన కరువైందని చెప్పారు. మరో రెండు నెలల్లో జగన్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమన్నారు. రాష్ట్రంలో అన్ని ఉన్నత పదవుల్లో కూడా జగన్ సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారని అన్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని చెప్పారు. వై నాట్ 175 అన్న ముఖ్యమంత్రికి నేడు పలు నియోజకవర్గాల్లో క్యాండిట్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. తెలుగుదేశం, జనసేన కూటమికి 160 పైగా ఎమ్మెల్యే సీట్లు వస్తాయని చెప్పారు. జగన్ అని వర్గాల ప్రజలను మోసం చేశారని అలాగే ఉద్యోగులను కూడా మోసం చేసినట్లు చెప్పారు. విశాఖపట్నంలో నిర్వహించిన సభ లాంటివి రాష్ట్రంలో మరో మూడు ప్రాంతాల్లో జరగబోతున్నాయని అన్నారు. లోకేష్ పాదయాత్ర ప్రారంభించే నాడు అనేకమంది పలు రకాలుగా విమర్శలు చేశారని అయితే వారి విమర్శలను పటా పంచలు చేస్తూ యువగళం పాదయాత్ర కొనసాగిందన్నారు. 92 నియోజకవర్గాల్లో లోకేష్ పాదయాత్ర చేసినట్లు చెప్పారు. పాదయాత్రలో లోకేష్ అనేక సమస్యలను తెలుసుకున్నారని అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. వినుకొండ నియోజకవర్గంలో ఇంటింటికి మంచినీటి కొళాయి ఏర్పాటు అలాగే ఊరకపుడిశాల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తారని పేర్కొన్నారు. జగన్ పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మాట తప్పారని ఆరోపించారు. యువగళం బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, పివి సురేష్ బాబు, పల్ల మీసాల దాసయ్య తోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చెకుముకి పరీక్షలు విజయవంతం

విశాలాంధ్ర-వినుకొండ: ఆంధ్రప్రదేశ్ జన విజ్ఞాన వేదిక శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం చెకుముకి మండల స్థాయి పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు. వీటిలో అర్బన్ ప్రభుత్వ పాఠశాలల విభాగంలో వినుకొండ జడ్పీ బాలికల హైస్కూల్, కేజీబీవీ పాఠశాలలు ప్రథమ, ద్వితీయ స్థానాన్ని దక్కించుకోగా, ప్రైవేటు పాఠశాలల విభాగంలో గీతమ్ హైస్కూల్, విద్యా వికాస్ హైస్కూల్, గీతాంజలి హైస్కూల్ ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకోగా, రూరల్ విభాగంలో ఏపీ మోడల్ స్కూల్, చీకటీగల పాలెం, జడ్పీహెచ్ స్కూల్, నడిగడ్డ, ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచాయి. ఈ 6 పాఠశాలల నుండి జిల్లా స్థాయికి ఎంపిక అయినవారు జెడ్ పి హెచ్ గర్ల్స్ స్కూల్, వినుకొండ. ఏపీ మోడల్ స్కూల్, చీకటి గల పాలెం, గీతమ్స్ హైస్కూల్, వారు జిల్లా స్థాయి పరీక్షల లో పాల్గొనవలసి ఉంటుందని జన విజ్ఞాన వేదిక నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు అప్ప రాజు నాగేశ్వరరావు, వినుకొండ శాఖ అధ్యక్షులు జి కమలారామ్, కార్యదర్శి భాగవతుల రవికుమార్ జనవిజ్ఞాన వేదిక యూత్ కార్యదర్శి రమేష్, సిహెచ్ రఘు, నాగేంద్రుడు, జె. వి. వి. బొల్లాపల్లి కన్వీనర్ ఎస్. చలపతిరావు, వినుకొండ కో కన్వీనర్ చంద్రశేఖర్, జాషువా సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు సిహెచ్ జాన్ సుందర్రావు, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో జై కిసాన్- జై భారత్

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక కారంపూడి రోడ్డులోని శ్రీచైతన్య టెక్నోపాఠశాలలో గురువారం జై కిసాన్- జై భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదర్శ రైతులు అయినా నెల్లూరి శివరామయ్య, నెల్లూరి బాల నాగేశ్వర రావులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి వారి ద్వారా వ్యవసాయ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఎన్.శివరామయ్య, ఎన్.బాలనాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయాన్ని, ప్రకృతి సిద్ధంగా చేయాలని, రైతులను గౌరవిస్తూ వారు పండించిన పంటలకు తగిన గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆదినారాయణ మాట్లాడుతూ రైతులు వెన్నెముక లాంటి వారు, పల్లెటూర్లు పట్టు కొమ్మల వంటివని, రైతులను గౌరవిస్తూ, వారిని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఏజిఎం. అంజయ్య , రీజనల్ ఇంఛార్జ్ సురేంద్ర , కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఏ. ఓ. సుధాకర్, డీన్ మసూద్ భాషా, ఇంఛార్జ్ లక్ష్మణరావు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం వినుకొండ మున్సిపల్ కాంప్లెక్స్ సెంటర్లో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకురాలు, వినుకొండకు సుపరిచితురాలు అయినా శ్రీమతి డాక్టర్ నన్నపనేని సుధా యూత్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలలో జగనన్న చిత్రపటం ముద్రించిన భారీ కేక్, భారీ అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, సీనియర్ అడ్వకేట్ చింతలచెరువు వెంకిరెడ్డి మాట్లాడుతూ వినుకొండ లాంటి వెనుకబడిన, అభివృద్ధి చెందని ప్రాంతాలకు శ్రీమతి డాక్టర్ నన్నపనేని సుధా లాంటి విజ్ఞానవంతురాలు, నిబద్ధత కలిగిన సీనియర్ నాయకులు యొక్క అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మ వెంకటరెడ్డి, నాగిరెడ్డి వెంకటరెడ్డి, మూడఒత్తు కోట నాయక్, పఠాన్ కరీముల్లా ఖాన్, చింత ఆదిరెడ్డి, అన్నా సుబ్బారావు, వి.వి మురళీకృష్ణ, రాంజీ నాయక్, దావులూరి శ్రీనివాసరావు, కొమ్మిరెడ్డి శివారెడ్డి, వజ్రాల రాఘవరెడ్డి, దాట్ల అంజిరెడ్డి, పొట్లూరి హరి నంద, నక్క యోగయ్య, కొమ్మతోటి సుధాకర్ బాబు , మరియు వినుకొండ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మరియు డాక్టర్ నన్నపనేని సుధా అభిమానులు పాల్గొన్నారు.

చెవిలో పూలు పెట్టుకుని అంగన్‌వాడీల నిరసన

విశాలాంధ్ర-నరసరావుపేట : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 10వ రోజు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు గురువారం ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో నరసరావుపేట గాంధీ పార్క్ వద్ద చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలియజేశారు. అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను తక్షణ పరిష్కారం చేయాలని లేనిపక్షంలో సమ్మె మరింత ఉధృతంగా కొనసాగుతుందని నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలియజేశారు.

జననేత జగన్ పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పుట్టిన రోజులు జరుపుకో వాలని ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమా ఆకాంక్షించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ పుట్టినరోజు సందర్భంగా బస్టాండ్ సమీపంలో ఉన్న ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పార్టీ శ్రేణుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీమంత్రి, గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, గుంటూరు కృష్ణా జిల్లాల కో-ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం జగన్మోహన్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గం గెలిపించి సీఎం జగన్‌కు బహుమతిగా అందిస్తామని పిలుపునిచ్చారు. సీఎం జగన్ 51వ జన్మదిన వేడుకలు సందర్భంగా చిరు వ్యాపారాలు చేసుకునే నిరుపేదలైన 51 మందికి తోపుడు బండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

జనం గుండెల్లో కొలువైన సీఎం జగన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విచ్ఛిన్న రాజకీయాలతో రాష్ట్రమంతటా అలుముకున్న అంధకారాన్ని చీల్చుకుంటూ జనం కోసం వచ్చిన వెలుగుల సూర్యుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య పేర్కొన్నారు. జనం గుండెల్లోనే జగన్ నేరుగా కొలువయ్యారని ఆయన కొనియాడారు. సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గురువారం గుంటూరులో భారీ బైక్ ర్యాలీ పానుగంటి చైతన్య నిర్వహించారు. ఈ సందర్భంగా బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ నగరంలోని అన్ని ప్రధాన కూడళ్ళ మీదుగా కొనసాగింది. అనంతరం పానుగంటి చైతన్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమం.. ప్రజలకు మెరుగైన జీవన విధానం కోసం ఏం చేయడానికి అయినా వెనుకాడని తత్వం జగన్‌మోహన్‌రెడ్డి సొంతమని అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన తీసుకున్న ప్రతి నిర్ణయం..వేసిన ప్రతి అడుగు ప్రజల కోసమేనని పానుగంటి చైతన్య తెలిపారు.

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా రంగంలో కనీవినీ రీతిలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచం పాటి వెంకట కృష్ణ(ఆచారి) తెలిపారు. గురువారం బ్రాడిపేటలోని శ్రీ శారదా నికేతన్ ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆచారి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం విలేకరులతో వెంకట కృష్ణ ఆచారి మాట్లాడుతూ రూ.620 కోట్లతో 4 లక్షల 34 వేల 185 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేశారన్నారు. మన పిల్లలు ప్రపంచంలోనే అత్యున్నత స్థాయిలో ది బెస్ట్‌గా ఉండాలన్నదే సిఎం జగన్ ఆకాంక్ష అన్నారు. పిల్లలకు రూ.17,500 విలువగల ట్యాబ్ అవసరమైన బైజూస్ కంటెంట్‌ను ఉచితంగా ఇస్తూ ప్రోత్సహిస్తున్నరని ఆచారి చెప్పారు. కార్యక్రమంలో ఐటి చింకా సురేంద్ర, మెడికల్ ఆఫీసర్ పెద్ది సాంబశివరావు, స్కూల్ హెచ్ఎం ఉషాకుమారి, స్వరాజ్య లక్ష్మి, గోపాలరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో గణిత విభాగం అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ గణిత విభాగం ఆధ్వర్యంలో 3వ అంతర్జాతీయ సదస్సును గురువారం ఘనంగా ప్రారంభించారు. అలీఘడ్ యూనివర్సిటీ నుంచి గణిత విభాగ ఆచార్యులు డాక్టర్ రైజ్ అహ్మద్, వర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ కేఎస్ జగన్నాథరావులు సదస్సుకు ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించి ప్రసంగించారు. వర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ కేఎస్ జగన్నాథరావు మాట్లాడుతూ వైద్య రంగానికి గణితం ఆవశ్యకత ఎంతో అవసరముందన్నారు. అలీఘడ్ యూనివర్సిటీ నుంచి గణిత విభాగ ఆచార్యులు డాక్టర్ రైజ్ అహ్మద్ మాట్లాడుతూ తాను రూపొందించిన గణిత పరిశోధనా పత్రం గురించి వివరించారు. మలేషియా యూసీఎస్ఐ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ కె.రత్నవేలు ఆన్‌లైన్ ద్వారా పాల్గొని పరిశోధనా పత్రాలు వాటి విలువలను లెక్కించు విధానాలతో పాటు ఇతర దేశాలు ప్రచురణ పత్రాల శాతాన్ని వాటి ప్రాముఖ్యతను వివరించారు. గణిత విభాగాధిపతి డాక్టర్ బీవీ అప్పారావు మాట్లాడుతూ ఈ సదస్సు ఉద్దేశ్యాన్ని ప్రస్తుతం జరుగుతున్న గణిత పరిశోధనలు వాటి ప్రాముఖ్యత, ఇతర విభాగాలతో గణితాన్ని అనుసంధానం చేయడం గురించి వివరించారు. ప్రపంచ స్థాయిలో ఆర్థికపరమైన సవాళ్లను అధిగమించడం కోసం గణిత శాస్త్రంలో నిపుణులైన మేథావులు, గణిత విభాగ పరిశోధకులు వారు రూపొందించిన పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు. దీంతో పాటు ఇతర దేశాలకు చెందిన పలువురు గణిత పరిశోధకులు ఆన్‌లైన్ ద్వారా తమ పరిశోధనా పత్రాలను ప్రచురించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సుకు డాక్టర్ ఎస్.రమేష్ బాబు కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి గణత మేథావులు, నిపుణులు, అధ్యాపకులు, పరిశోధనా విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని మొదటి రోజు కార్యక్రమాన్ని జయప్రదం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ఈడీ డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రమణ్యం, ఎఫ్ఇడి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.శివగంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆత్మహత్య చేసుకుంటుంటే చోద్యం చూస్తున్న ప్రభుత్వం: జంగాల

విశాలాంధ్ర-దుగ్గిరాల : రైతులకు పంట నష్టపరిహారం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం బడా కార్పొరేటర్లకు రాష్ట్ర సంపదను దోచిపెడుతూ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే చోద్యం చూస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ, టీడీపీ, రైతు సంఘం నాయకులు యువ రైతు కిషోర్ బాబు భౌతికకాయాన్ని సందర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఉండగా రైతులు ఆత్మహత్యలు తప్ప వ్యవసాయం చేసుకొని బాగుపడే పరిస్థితి లేదని జంగాల ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని దుగ్గిరాల మండలం వీర్లపాలెంలో నెమలికంటి కిషోర్ బాబు అనే యువ రైతు ఆత్మహత్యకు పాల్పడటం ఎంతో బాధాకర విషయమని అన్నారు. తుఫాన్ వలన 5 ఎకరాల మినప పంట నష్టపోయి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వస్తుందో లేదో అని అప్పు తీర్చే మార్గం లేక పురుగుల మందు సేవించి బలవన్మరణానికి పాల్పడటం ఎంతో బాధాకర విషయం అని విచారణ వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం దుగ్గిరాలకి చెందిన రైతు తుళ్ళిమిల్లి బసవపున్నయ్య ఆత్మహత్య మరువకముందే, పక్క గ్రామంలో యువ రైతు కిషోర్ బాబు మరణం ఎంతో కలచివేసిందని, రాష్ట్రంలో రోజుకు ఎంతోమంది రైతులు నష్టపోయి ఆత్మహత్యలు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం బడా కార్పొరేటర్లకు భూములను దోచుపెడుతూ రైతులు ఆత్మహత్యలు చేసుకుని తనువులు చాలిస్తుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి తన ఖజానా నింపుకుంటూ చోద్యం చూస్తున్నారని జంగాల మండిపడ్డారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూనే రైతులను ఎప్పటికప్పుడు ఏమారుస్తూ రైతు కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు జవ్వాది సాంబశివరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యార్లగడ్డ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మాచర్ల : సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సోదరుడు వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. ముందుగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా సాగిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలను ఆదర్శంగా సీఎం జగన్ మహోత్తరమైన సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలకు చేరువయ్యారన్నారు. స్వలాభాన్ని మరిచి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ అని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో సంక్షేమం ఫలాలు దక్కని ఇల్లు లేదన్నారు. ఆయన చేపట్టిన ప్రతి పథకం పారదర్శకంగా ఉంటుందన్నారు. అవినీతి రహిత పాలన ఆయనకే సాధ్యమైందన్నారు. నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపించే ముఖ్యమంత్రి సీఎం జగన్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో తిరిగి సీఎం జగన్ ముఖ్యమంత్రిని చేసేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి, రక్తదానం చేసిన పలువురు నాయకులు, కార్యకర్తలను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, శ్రీనివాస శర్మ సాయి మార్కొండారెడ్డి, తాడి వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, గట్ల కోటిరెడ్డి, మేకపోతు శ్రీనివాసరెడ్డి, ఎర్రబోతుల శ్రీనివాసరావు, ఉప్పలపాడు జానీ, షేక్ అల్లావుద్దీన్, పోలా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రెంటచింతల : సీఎం జగన్ జన్మదిన వేడుక గురువారం రెంటచింతలలో ఘనంగా జరిగింది. ఎంపీపీ చౌడేశ్వరీ, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి బారీ కేక్ కట్ చేశారు. జగన్ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి చౌడేశ్వరీ వెల్లడించారు. అనంతరం అన్నదానం జరిగింది. మండలంలోని 10 గ్రామాలలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. జెట్టిపాలెంలో పాట కచేరి చేపట్టారు. కార్యక్రమంలో మద్దిరాల కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కరరెడ్డి, పేర్ల ముత్తయ్య, మోర్తల ఉమామహేశ్వరరెడ్డి, పూజల రామయ్య, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, పల్లెర్ల రాంబాబు, కొమ్మారెడ్డి మర్రెడ్డి, ఏరువ శౌరెడ్డి, తుమ్మా ఇన్నారెడ్డి, ఆదూరి ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ, జనసేన నేతలకు పరామర్శ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మన్నెం వారి వీధిలో కాలుకు సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ సీనియర్ నాయకులు ఆలూరి కొండయ్య చౌదరి, టిడ్కో గృహ సముదాయంలో సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న జనసేన రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి జంజనం సాంబశివరావులను గురువారం సగర సంఘం నాయకులు వేర్వేరుగా కలసి పరామర్శించారు. గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు పందేటి సాంబశివరావు, సంఘం నాయకులు కర్నాటి శివ సత్యనారాయణ, కటారి విష్ణుమూర్తి, గండికోట అచ్చయ్య, రాజారావు తదితరులు వారిని పరామర్శించిన వారిలో ఉన్నారు.

అంగన్‌వాడీ సమ్మెకు సీపీఐ మద్దతు

విశాలాంధ్ర-మేడికొండూరు : మేడికొండూరు సెంటర్‌లో అంగన్‌వాడీ సమ్మె 10వ రోజు కొనసాగింది. వీరికి సీపీఐ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త ముప్పాళ్ళ శివశంకర్ రావు మద్దతు తెలిపారు. జీతాలు పెంచమన్న ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ మేడికొండూరులో అంగన్‌వాడీ కార్యకర్తలు వినూత్నంగా భిక్షాటన చేశారు. తమ డిమాండ్లు సాధించేవరకు సమ్మె విరమించరాదని, వీరికి సీపీఐతో పాటు వామపక్షాలు అండగా ఉంటాయని శివశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, శివపార్వతి, జమీల, స్వరూప అలాగే కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి బొట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సుశీలమ్మకు ఎమ్మెల్యే కిలారి నివాళి

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణ భావన్నారాయణ కాలనీకి చెందిన సొంట్టెం రవికృష్ణ మాతృమూర్తి గురువారం అకాల మరణం పొందారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య రవికృష్ణ గృహానికి వెళ్లి సుశీలమ్మ(80) పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలతో ఘన నివాళులర్పించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజును మండల పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యా లయంలోనూ నియోజక వర్గం ఇంచార్జ్ ఈవూరు గణేష్ హాస్పిటల్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి కేక్‌ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఈఊరు సుబ్బారావు మెమోరియల్ వైద్యశాల వద్ద ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏడుకొండల రెడ్డి. ఎంపీపీ మత్తి దివాకర్, రత్న ప్రసాద్, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ సారథి జగన్

విశాలాంధ్ర - వేమూరు: సంక్షేమ పాలన అందిస్తూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల హృదయా లలో చిరస్థాయిగా నిలిచి పోయారని వైసీపీ వేమూరు నియోజకవర్గ ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రం వేమూరులో ముఖ్యమంత్రి జన్మదినాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వఅశోక్ బాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్రంలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని, ప్రజలు ఆయనకు అన్నివేళలా అండగా ఉంటారని తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు, జడ్పిటిసి గాజుల హేమలత, ఎంపీపీ యల్లమాటి మోహనరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గాజుల భాను ప్రకాష్, మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర్ రావు, వైస్ ఎంపీపీ షేక్ బాజీ, కోఆప్షన్ సభ్యులు సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలోకి యువత చేరిక

విశాలాంధ్ర - రేపల్లె : జనసేన పార్టీ సిద్ధాం తాలకు ఆకర్షితులైన యువత పార్టీ సభ్య త్వం తీసుకుంటున్నా రని పట్టణ అధ్యక్షులు రాసం శెట్టి మహేష్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణంలోని 26 వార్డు కి చెందిన సాధిక్ బేగ్ అతని అనుచరులు పార్టీలో చేరారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన వైసీపీ కార్యకర్తలు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు నాయకత్వంలో పార్టీలో చేరినట్లు వివరించారు. ప్రజాసమస్యలపై పవన్ కళ్యాణ్ స్పందిస్తున్న విధానానికి ప్రజల్లో చైతన్యం వచ్చిందన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుందని తెలిపారు. 26 వార్డు లో ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి జనసేన పార్టీ తరపున బలంగా ముందుకు వెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శులు షేక్ ఇంతెహాన్, దేవగిరి శంకర్, పట్టణ కార్యదర్శులు దున్నా రాజశేఖర్, షేక్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్లు అందజేత

విశాలాంధ్ర - కర్లపాలెం : సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మది నాన్ని పురస్కరిం చుకుని మండలంలోని బుద్దాం గ్రామంలో ఎమ్మె ల్యే కోన రఘుపతి బాపట్ల జిల్లా వైసీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్యలు దివ్యాంగులు కొండమూది ఆదం, ఆట్ల కొండలరెడ్డిలకు వీల్ చైర్‌లు, సంక కర్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ దొంతి బోయిన సీతారామిరెడ్డి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ షేక్ ఆసీఫ్ అలీ, వైసీపీ మండల అధ్యక్షులు యల్లావుల ఏడుకొం డలు, చిక్కాల సాగర్, మార్పు బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పు లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎంఈఓ ఉయ్యూరు వెంకటేశ్వర రావు అన్నారు.గురువారం మండలం లోని స్థానిక పిట్టలవానిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండ లంలోని ప్రభుత్వ పాఠశాల చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన బై జ్యూస్ ట్యాబ్‌లను ఎంఈఓ అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొలగాని అరుణకుమారి సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవ రావు, తదితరు ఉపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఎస్.చంద్రిక తెలిపారు.గురువారం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోనికి తీసుకు వెళ్లేందుకు వికసిత భారత్ సంకల్పం యాత్రను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.వికసిత భారత్ సంకల్పం యాత్ర కార్యక్రమంలో భాగంగా చందోలు సచివాలయం 1 పరిధిలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన జాతీయ కార్యక్రమాలలో ప్రతి గ్రామం నందు తెలియజేస్తూ ప్రతి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు అవగాహన కల్పిస్తున్నామని దాన్లో భాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల ఎంపీపీ షేక్ బాజీ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కరీమున్నిస్సా, ఎంపీడీవో శేషమాంబ, ఈఓపిఆర్డి పద్మజ, ఏపీఎం సంతోష్ కుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ సుభాషిణి, వైద్యులు డాక్టర్ వి.లోకేష్, ఎంపీహెచ్ఈఓ కే నాగేశ్వరరావు, ఎంపిహెచ్ఎస్‌యు నరసింహారావు, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

బాపట్ల టీడీపీ ఎంపీ రేసులో గణపతి...!

- పోలీస్ శాఖ నుంచి ప్రజా సేవలోకి
- కొన్నేళ్లుగా చురుగ్గా సేవా కార్యక్రమాలు
- ఏడు అసెంబ్లీ పరిధిలో గణపతికి బలమైన ఫాలోయింగ్
- మొగ్గు చూపుతున్న పార్టీ ముఖ్య నాయకులు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పార్లమెంట్‌కు టీడీపీ తరుపున అద్దెపల్లి గణపతి పోటీలో దిగనున్నట్లు సర్వత్రా చర్చ జరుగుతుంది. బాపట్ల పార్లమెంట్ స్థానానికి శ్రీరాం మాల్యాద్రి, పనబాక లక్ష్మి, వైసీపీ నుంచి గెలిచి టీడీపీ లోకి ఇటీవల వచ్చిన తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పేర్లు వినిపిస్తున్నా గణపతి పేరు అధినాయకుని వద్ద ముందు వరసలో ఉన్నట్లు తెలిసింది. గణపతి ప్రస్తు తం పోలీస్ శాఖలో అమరావతి పరిధిలో సీఐ కేడర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో గణపతికి ప్రజల్లో మంచి ఫాలో యింగ్ ఉంది. గత కొన్నేళ్లుగా పలు విధాలుగా సేవా కార్యక్రమాలు చేస్తూ తనదైన శైలిలో ప్రజలతో మమేకమ య్యారు. ఆపదలో ఉన్న వారికి ఉండగా ఉంటూ అవసర తలో ఉన్న వారికి చేయూతనిస్తూ భరోసా కల్పిస్తున్నారు. బాపట్ల పార్లమెంట్‌లో టీడీపీ చేపడుతున్న పలు సర్వేల్లో గణపతి పేరు విరివిగా వినపడుతున్న నాయకుల్లో చర్చ జరుగుతుంది.

అద్దెపల్లి గణపతి కుటుంబం స్వస్థలం బాపట్ల జిల్లా. ప్రస్తుతం గుంటూరులో ఉద్యోగా రీత్యా నివాసం ఉంటున్నారు. టీడీపీ స్థానాన్ని ఆశిస్తున్న వారిలో గణపతి ఒక్కడే స్థానికుడు కావటం విశేషం. ఉద్యోగం ఎక్కడ చేసిన మంచి గుర్తింపు పొందుతున్నారు. గణపతికి సీటు కేటాయిస్తే ఎలా ఉంటుందనేది టీడీపీ అధినాయకుడు నారా చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు లోకేష్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. గతంలో సీటు ఆశించిన పనబాక లక్ష్మి ప్రస్తుతం బాపట్ల సీటుపై అంతగా ఆసక్తి కనిపించటం లేదు. అదేవిధంగా ఉండవల్లి శ్రీదే వికి ఎమ్మెల్సీ లేదా తిరువూరు అసెంబ్లీ సీటు ఇస్తారనే ప్రచారం మరోవైపు జరుగుతుంది. టీడీపీ నుంచి శ్రీరాం మాల్యాద్రికి రెండు సార్లు సీటు ఇచ్చారు. వైసీపీ నుంచి నందిగం సురేష్ మళ్లీ పోటీ చేస్తారనే ప్రచారంతో అదే సమాజిక వర్గానికి చెందిన గణపతికే టీడీపీలో సీటు ఇచ్చే అవకాశం ఉంది. గణపతి ఎస్సీ మాదిగ సామాజికవర్గం కాగా ఆయన సతీమణి మాల సమాజికవర్గం కావటం అతనికి కలిసివచ్చే అంశం. మరోవైపు గణపతి మామ ఉమ్మడి గుంటూరు జిల్లా బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు చేశారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేయటంతో పార్టీలో ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. ఇదికూడా గణపతికి అదనపు బలంగా చెప్పొచ్చు.

వైసీపీ బీఫామ్‌తో పోటీచేసి మంచి మెజారిటీతో గెలుస్తా: కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి; వచ్చే ఎన్నికల్లో అద్దంకి నియో జకవర్గం నుంచి వైసీపీ బీఫామ్ తీసుకొని పోటీచేసి మంచి మెజారిటీతో గెలుస్తానని శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ధీమా వ్యక్తం చేశారు. గురు వారం సింగరకొండ రోడ్డులోని వైసీపీ కార్యాల యంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన,సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్‌చేసి పార్టీ అభిమానులకు తినిపించారు. అనం తరం పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ గడచిన నాలుగున్నే ళ్లలో నియోజకవర్గంలో 90శాతం మందిని కలిశానని, పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా విజయవంతం చేశానన్నారు. నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తల అభిప్రాయానికి అనుగుణంగా అద్దంకి సీటు తనకే దక్కు తుందన్నారు. కొన్ని శక్తులు తనకు సీటు రాకుండా అడ్డు కుంటున్నాయని వారికి ఏసు మంచి బుద్ధిని, ఆలోచనను ప్రసాదించాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో పాల్గొన్న అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరట య్య మాట్లాడుతూ నియంత్రుత్వ పోకడల వల్ల ఓటమి తప్పదన్నారు. 1977లో తనకు తిరుగులేదని నియం త్రుత్వ పోకడలతో అధికారాన్ని చలా యించిన నాటి ప్రధాని ఇందిర ప్రభుత్వాన్ని గద్దెదించిన విషయాన్ని గుర్తుంచుకోవాల న్నారు. కార్యక్రమంలో కొరిశపాడు, బల్లికురవ, జె.పం గులూరు మండలాల వైసీపీ అధ్యక్షులు రావి శ్రీధర్, చింతల పేరయ్య, యర్రం శ్రీనివాసరెడ్డి, బాపట్ల జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు జ్యోతి హనుమంతరావు, కొరిశపాడు ఎంపిపి ప్రసన్నకుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్, వార్డు కౌన్సిలర్‌లు షేక్ జబ్బార్,యేజెండ్ల నాగరాజు, కొత్తగొర్ల బాలు,కొమ్మాలపాటి సుధీర్,వైసీపీ నాయకులు సందిరెడ్డి రమేష్,స్వర్ణ వంశీకృష్ణ పాల్గొ న్నారు. రెండువేల మంది పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

తలలు పగిలిన.. తాళాలు పగలనివ్వం

విశాలాంధ్ర - రేపల్లె : మా తలలు పగిలిన తాళాలు మాత్రం పగలగొట్ట నివ్వం అంటూ అంగన్వాడీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాయ మైన సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు స్థానిక తాలూకా కార్యా లయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె 10వరోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా గురువారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి రహదారి పైనే భోజనాలు చేసి నిరసన తెలిపారు. అనంతరం రేపల్లె పట్టణంలో అధికారులు అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగల గొడుతున్నారన్న విషయం తెలుసుకున్న అసోసియేషన్ నాయకులు అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్లు ఆయా కేంద్రాలకు చేరుకుని అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టకండి అవసరమైతే మీరు తీసుకు వచ్చిన సుత్తితో మా తలలు పగులగొట్టండి మా రక్త చూసైనా ముఖ్యమంత్రికి మనస్సు కరుగుతుందేమో అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారు లను అడుకోవడంతో వెనుతిరిగి వెళ్లారు. ఉదయం 11 గంటల సమయంలో ప్రభుత్వ వైఖరిని, అధికారుల నిరంకుశ వైఖరిని నిరసిస్తూ మండల పరిషత్ కార్యాలయం ఆందోళన నిర్వహించారు. మా సమస్యలు పరిష్కరించే వరకు ఎన్ని ఇబ్బందులు కలిగించిన సమ్మెను విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు, సీపీఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, అసోసియేషన్ నాయకులు జి. నాగమల్లేశ్వరమ్మ, కనకదుర్గ, అరుణశ్రీ, అనూష, తులసి, శ్రీలేఖ, విజయ, ఉమా, సునీత, వాణి తదితరులు పాల్గొన్నారు.

సోదరభావంతో క్రిస్మస్ జరుపుకోవటం హర్షణీయం

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ శాఖ అందరూ సోదరభావంతో క్రిస్మస్ వేడుక జరుపుకోవటం హర్షణీయం అని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా ఏఆర్ పోలీస్ కార్యాలయం వద్ద పోలీస్ సిబ్బంది నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలో ఎస్పీ పాల్గొన్నారు. పాస్టర్ ఎం నాతనియేల్ క్రిస్మస్ ఆరాధన చేయగా ఎస్పీ సెమి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. క్రీస్తు జీవించిన జీవన విధానం, ఎదుటి వ్యక్తుల పట్ల చూపిన ప్రేమ ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనటం వ్యక్తిగతంగా తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలి పారు. బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశులు, బాపట్ల ఏ.ఆర్ డిఎస్పీ ఎం.డి.హెచ్. ప్రేమ్ కుమార్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ , అడ్మిన్ ఆర్.ఐ ఎల్. మన్మథరావు , వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్ , హెూంగార్డ్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్ , బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాశులు , బాపట్ల రూరల్ సీఐ జి.వేణుగోపాల్ రెడ్డి , పాస్టర్ ఎం. నాతనియేల్ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - నిజాంపట్నం : జన విజ్ఞాన వేదిక నిజాం పట్నం మండల శాఖ ఆధ్వ ర్యంలో గురువారం నిజాం పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లకు చెందిన విద్యార్థులకు చెకుముకి సైన్సు పోటీ పరీక్ష ను నిర్వహించారు.ఈ పరీక్షలో విజేతలుగా ప్రభుత్వ పాఠశాల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తుపల్లి, ప్రైవేట్ విభాగంలో ఆల్ కమర్ క్రియేటివ్ అకాడమీ నిజాంపట్నం పాఠశాలలు ప్రథమ స్థానంలో నిలిచాయని జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు దబ్బకూట్టి హరిబాబు తెలిపారు.ఈ విజేతలకు జనవరి 7న జిల్లా స్థాయి పోటీ పరీక్ష ఉంటుందని అందులో వీరు పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్ బాపయ్య విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, జనవిజ్ఞాన వేదిక మండల కమిటీ సభ్యులు చంద్రయ్య, కుమార్, యూటీఎఫ్ నిజాంపట్నం మండల శాఖ అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి గణేష్ రావు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండలాధ్యక్షుడిగా గుడారంకయ్య

విశాలాంధ్ర - కర్లపాలెం : ఎస్టీయూ మండల నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎంపీరాజుపాలెం ఎంపీయుపి ఉర్దూ స్కూల్‌లో ఎస్టీయూ మండల కౌన్సిల్ సమావేశం మండల అధ్యక్షులు పి. పరిశుద్ధరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాసరావు పాల్గొని ఎస్టీయు ఉద్యమ చరిత్ర గురించి తెలిపారు. ఎస్టీయు సంఘం ఉపాధ్యాయుల బాధ్యతలు, హక్కుల కోసం ఉపాధ్యాయుల సమస్యల సాధన కొరకు ముందుండి పోరాడుతుందన్నారు. అధ్యక్షులు వై గుడారంకయ్య, ప్రధాన కార్యదర్శి ఓ శ్రీనివాసరావు, కోశాధికారి బి. సుబ్బారావు,గౌరవ అధ్యక్షులు పి. రామారావు,జిల్లా కౌన్సిలర్లు ఎస్. బి. సుభానీ,బి. వెంకటేశ్వర్లు,బి. నాగరాజు,పి. పరిశుద్ధరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యాయవాణి కన్వీనర్ పివి నాగరాజు ఎలక్షన్ అధికారిగా వ్యవహరించారు. ఈ సమావేశంలో ఎస్టీయూ జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎస్. బి.సుభాని, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగరాజు, వై.గుడారంకయ్య, కె. బుజ్జిబాబు, ఏసంగీతబాబు, ఎస్. ఏసుదాసు, పి. వెంకటరావు, వై. తిరుపతయ్య, టి.శివయ్య, బి.సుబ్బారావు, రత్నప్రమేష్, ఎమ్. శ్రీనివాసరాజు, డి. ఆదినారాయణ, శ్రీనివాసరావు, పి. సురేష్, సి.హెచ్ ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - రేపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సంద ర్భంగా వైసీపీ నాయకులు న్యాయవాది బొర్రా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండ లంలోని బేతపూడి గ్రామంలో కేక్ ను కత్తిరించి కార్యకర్తలకు సీఎం జన్మదినో త్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 150 బైకులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్య శాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని నిరాశ్రయుల ఆశ్రమంలో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అసెంబ్లీ సీటు ను తనకు ఇవ్వాలని అధిష్టానాన్ని కోరినట్లు తెలిపారు. గౌడ, కాపు సామాజికవర్గాలలో ఉన్న మిత్రుల సహకారంతో అత్యదిక ఓట్లు సొంతం చేసుకుంటానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జీ మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పాలకులు కులాల మధ్య సఖ్యత లేకుండా కుల రాజకీయలను ప్రోత్సహించారని అన్నారు. గౌడ సామాజికవర్గంలో సీటు ఇస్తే బొర్రా శ్రీనివాసరావు కు ఇవ్వాలన్నారు, కాపు సామాజికవర్గానికి ఇవ్వదలిస్తే తన పేరును పరిశీలించాలని కోరారు. ఇద్దరిలో ఎవ్వరికీ ఇచ్చిన ఒకరికొకరం కులాలకు అతీతంగా సహకరించుకుంటామని చెప్పారు. డాక్టర్ గణేష్ కు ఇవ్వాలంటే మరో సారి పరిశీలించుకోవాలని సూచించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని నీలకంఠపురం వృద్ధాశ్రమంలో దేవాంగ కార్పొ రేషన్ చైర్మన్ బీరక సురేంద్ర ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా విద్యా, వైద్య ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ సామాజిక విప్లవానికి నాంది పలికిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. జనవరి 1 నుండి వృద్ధులకు పింఛన్లు 3000 వరకు పెంచి ఇస్తురన్నారు.నేటి ఆధునీకరణ ప్రపంచానికి పోటీగా విద్యలో రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్నారన్నారు. ప్రజా ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్షతో పాటు ఆరోగ్యశ్రీ పరిధిని 25 లక్షల వరకు పెంచి పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధా ఆశ్రమ నిర్వాహకులు గుత్తి విశ్వేశ్వర రావు,రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి జానా గణేష్ , నాయకులు మాచర్ల గౌరి శంకర్, కామిశెట్టి శ్రీనివాసరావు , పేరక మల్లేశ్వరరావు ,కోలుకుల శ్రీనివాస్ రావు, బుద్ధి శ్రీనివాసరావు, బీరక సురేష్,లేళ్ల శ్రీకృష్ణ, పన్నెం మల్లికార్జున, ఆసాది వెంకట స్వామి రెడ్డి, మాచర్ల హేమంత్, గుంటూరు బ్రహ్మం, బట్ట శివ, పన్నెం సుబ్బారావు యూత్ పాల్గొన్నారు.

సివిల్ ఎస్సైగా కోలలపూడి యువకుడు

విశాలాంధ్ర - మార్టూరు : మండలంలోని కోలలపూడి యువకుడు గాలి రాంబాబు బుధవారం రాత్రి ప్రకటించిన ఎస్ఐ పరీక్ష ఫలితాలలో ఎంపికైయ్యారు. రాంబాబు10వ తరగతి కొలలపూడి హైస్కూల్‌లో, ఇంటర్ విజయవాడ శ్రీ చైతన్య కాలేజ్, డిగ్రీ చిలకలూరిపేట డి.ఆర్. యన్.డిగ్రీ కాలేజీ లో విద్య అభ్యసించారు. ప్రస్తుతం రైల్వేలో ఉద్యోగం చేస్తూ ఎస్ఐ పరీక్షలకు శిక్షణ తీసుకున్నారు. తల్లిదండ్రులు రాజారావు- పద్మావతి వ్యవసాయ కూలీలు. కుటుంబీకులు ఎంతో కష్టపడి చదివించారని రాంబాబు తెలిపారు. చిన్నప్పటి నుంచి ఆటలు అంటే ఎంతో ఇష్టమని, అటలతోపాటు ఇష్టపడి చదివానని ఎస్ఐ సాధించాలని కోరిక మొదటి ప్రయత్నంతో సాధించానన్నాడు. కష్టపటి చదివితే ఎంతటి విజయాన్నైనాసాధించవచ్చని రాంబాబు తెలిపారు. రాంబాబు ఎస్ఐ గా ఎంపిక పట్ల కోలాలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్,గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో ఈ నెల మూడవ తేదీన చీరాల రామాపురం బీచ్‌లో జరిగిన రోటరీ జిల్లా స్థాయి సాగర తీర క్రీడా మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలని క్లబ్ అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు అన్నారు. ఆర్థికంగా, సేవాపరంగా సహకరించిన సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం రోటరీ ట్రెజెరర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలుదాసు రామకృష్ణ ఎస్ ఆర్ అండ్ పీ ఎం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా క్లబ్ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీరాల కృష్ణమూర్తి, డి వి సురేష్, జి వై ప్రసాద్, బి హేమంత్ కుమార్, డా పి వి ప్రసాద్, డా బాబూరావు, కరణం శ్రీనివాసబాబు, రఘుకుమార్, పలివేటి మురళీకృష్ణ, శీరాం రమేష్, పి వి తులసీ రామ్, రోటరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

ట్యాబ్‌లతో విద్యార్థులకు మెరుగైన విద్య

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ట్యాబ్ ల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందు తుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా చెప్పారు. విద్యా సంక్షేమ, సమగ్ర శిక్ష అభియాన్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని ఎనిమిదోవ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం గురువారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. జిల్లాలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ట్యాబ్ లను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన యాప్ ల వినియోగంతో విద్యార్థుల ఆలోచనలు, మేథోశక్తి పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న 11,462 మంది విద్యార్థులకు బైజూస్ యాప్ ఎక్కించిన ట్యాబ్ లను అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 6,554 ట్యాబ్లు రాగా, మిగిలిన 4,908 ట్యాబ్ లు ఐదు రోజుల్లో జిల్లాకు వస్తాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న వనరులను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, జిల్లా విద్యాశాఖ అధికారి పివి రామారావు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అద్దంకి; ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వైసీపీ ఆధ్వ ర్యంలో గురువారం అద్దంకిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రహదారుల అతిథిగృహం ఆవర ణలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో వైసీపీ నియోజకవర్గ ఇన్ చార్జి పానెం హనిమిరెడ్డి కేక్‌ను కట్‌చేసి పార్టీ నాయకులకు, అభి మానులకు పంచిపెట్టారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని హనిమిరెడ్డి ప్రారంభించారు. బంగ్లారోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు మారం వెంకారెడ్డి, సంతమాగు లూరు, అద్దంకి మండలాల వైసీపీ కన్వీనర్‌లు చింతా రామారావు, గుజ్జల జగన్‌మోహన్‌రెడ్డి, అద్దంకి పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు బివి.కృష్ణారెడ్డి, మేదం రామ్‌గోపాల్ రెడ్డి, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో 5వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండ లాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.

సచివాలయాలతో సేవలు ఇంటి వద్దకే

విశాలాంధ్ర - కర్లపాలెం : గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు ఇంటి ముందకే సీఎం జగన్ తీసుకు వచ్చారని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండలంలోని బుద్దాం గ్రామంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయాన్ని ఎమ్మెల్యే కోన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ ప్రజా రంజక పాలన అందిస్తున్న సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, జడ్పీటీసీ వేణుగోపాల్‌రెడ్డి, ఆసీఫ్, కాగిత బుల్లియ్య, మందపాటి పరమానందకుమార్, ఎల్లావుల ఏడుకొండలు తదితరులున్నారు.

నేడు ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర - బాపట్ల : ఇండియా కూటమి పార్టీల ఆధ్వర్యంలో శు క్రవారం నిరసన కార్యక్రమం జరుగుతుందని ఇండియా కూటమి బాపట్ల పలు పార్టీల నాయకులు తెలిపారు. అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు జెబి శ్రీధర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత మూడు రోజులుగా పార్లమెంటులో తమ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు 140 మంది విపక్ష ఎంపీలను పార్లమెంటు సమావేశాలకు రాకుండా సస్పెండ్ చేయడం చాలా దారుణమన్నారు. గురువారం ఇండియా కూటమి పార్టీలు సీపీఐ,సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ,విసికే నాయకులతో ఆధ్వర్యంలో నిరసన తెలపనున్నామన్నారు. విపక్ష ఎంపీలను సమావేశాలకు హాజరు కాకుండా సస్పెండ్ చేయడం భారతదేశ పార్లమెంటరీ చరిత్రలోనే దారుణమైన సంఘటన అన్నారు. పార్లమెంటులోకి బిజెపి ఎంపీ సిఫార్సుతో పాసులు తీసుకొని ఇద్దరు అగంతకులు పొగ బాంబులతో పార్లమెంటులో గందరగోళం సృష్టించడం దారుణమైన సంఘటన అన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం భద్రతా వైఫల్యం కారణంగానే జరిగిందన్నారు. నరేంద్ర మోడీ , కేంద్రమంత్రి అమిత్‌షా ఘటనపై వివరణ ఇవ్వాలన్నారు. ఈ సంఘటన కారకుడైన ఎంపీని ప్రశ్నించకుండా జరిగిన సంఘటనను పార్లమెంటులో లేవనెత్తిన ఎంపీలపై సస్పెన్షన్ చేయడం దారుణమైన సంఘటన అన్నారు. శు క్రవారం ఉదయం 11 గంటలకు జమ్ములపాలెం ఫ్లైఓవర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఇండియా కూటమి పార్టీలతో కలసి నిరసన ప్రదర్శనకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్ గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పటాన్ రాజేష్ , గుదే రాజారావు, పర్రె కోటయ్య, అశోక్ ,విసికె పార్టీ నాయకులు సలగల చంటిబాబు, రేగులగడ్డ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చార్వాక ఆధ్వర్యంలో సెమిక్రిస్మస్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అంటరానితనం నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ జి.చార్వాక జీఎస్సార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం తన కార్యాలయం వద్ద సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాల్వేషన్ ఆర్మీ పాస్టర్ వెంకట్రావు వాక్యోపదేశం చేశారు. క్రీస్తు పుట్టుక విశేషాలు భోదించారు. అనంతరం 200 మంది పేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శీలం రోజన్‌బాబు, గొర్రెముచ్చు వందనం తదితరులున్నారు.